అగ్ని సరస్సున వికసించిన వజ్రం

# నార్ల చిరంజీవి



సాహితీమిత్రులు

విజయవాడ.

అగ్ని సరస్సున వికసించిన వజ్రం

# నార్ల చిరంజీవి

ప్రచురణ

విశ్వేశ్వరరావు

సాహితీమిత్రులు
విజయవాడ.

agnisarassuna vikasinchina vajram
narla chiranjeevi

publisher :

visweswara rao
cell : 9490634849
Sahiti Mithrulu
Vijayawada - 2

Printing :

2009 Feb. 15

Cover Design :

A. Giridhar

*for copies :*

NAVODAYA PUBLISHERS
karalmarx road
vijayawada -2 ph : 0866 2573500

printed at :

SRI SRI PRINTERS
opp. maszid, arandalpet
karlmarx road, vijayawada - 2
Ph. (0866) 2433359, 9490634849

Rs. : 20/-
$ : 1

ఈ చిన్ని పుస్తకం తేవటం కోసం నన్ను ప్రోత్సహించిన మిత్రులు శివారెడ్డి గారికి
అడిగినంతనే విపులమైన వివరణతో కూడిన వ్యాసం వ్రాసి ఇచ్చిన వరవరరావు గారికి
కృతజ్ఞతలు



ఒక సిద్ధాంతం
ఒక జీవనసరళి
మనసులు గెలిచింది
మనతో నిలిచింది
............
ఈ నాలుగు పంక్తులకూ
కొండగుర్తు
కామ్రేడ్ వల్లిపల్లి నాగభూషణం
అంటే.....

కడపటి శతాబ్దం తొలి పాదంలో నిలిచి
నిన్నమొన్నటి దాకా కనీ...వినీ... గ్రహించి నిండు స్పృహతో కనుమరుగైన కామ్రేడ్

ఆ రోజుల్లో ఎనిమిదో క్లాసు వరకూ చదివిన చదువరి. పత్రికలను ఇరుగుపొరుగుకు
చదివి వినిపించిన కారణాన పంతులు అనిపించుకున్న ఉన్నతుడు
కమ్యూనిస్టు సిద్ధాంతాలు త్రికరణ శుద్ధిగా నమ్మాడు. మమేకమై నిలిచాడు

పత్రికలను కాలినడకన కాటూరు పరిసర గ్రామాల్లో పంచిన నిబద్ధత ఆయనది.
అర్ధాంగి లక్ష్మీతులసి సాహచర్యంతో కన్నబిడ్డలకు తన జీవితమే ఓ పాఠ్య గ్రంథంగా
చేసాడు
ఆడపిల్లల చదువు విషయంలో ముందుచూపుతో, పెద్దలమాట మేర మహిళల
పాలిటెక్నిక్ కళాశాల మొదటి బ్యాచ్‌లో తన బిడ్డలనూ చదివించి చాలా మందికి
స్ఫూర్తిగా, మార్గదర్శిగా నిలిచిన రోజు నేటికీ గర్వకారణమే

కవిపండితులు కాటూరు వెంకటేశ్వరరావు, నార్ల చిరంజీవి, ప్రముఖ సంగీతజ్ఞులు
పెండ్యాల నాగేశ్వరావు గార్ల ఆత్మీయతను పంచుకున్నాడు
కామ్రేడ్ సుందరయ్య గారి ఆదర్శాలకు గీటురాయిగా నిలిచాడు
జీవికకు సేద్యం చేశాడు. బడ్డీకొట్టు మొదలు.. మందులషాపు వరకూ నడిపాడు

నిక్కచ్చిగా ఉండడం తప్ప మొహమాటాలతో బతకడం తెలియదు; అబ్బలేదు
కష్టాన్ని నమ్మాడు. సాయంగా నిలిచాడు. కన్నవారి గౌరవాదరాలను పుష్కలంగా
అందుకున్నాడు. పిల్లల స్వేచ్ఛను గౌరవించాడు

వ్యక్తిత్వంతో బ్రతకడం ఆయన నేర్పిన గొప్ప పాఠం
అందుకే అంకితం...



## చిరంజీవి మామయ్య కోసం...

'గాలిలేదు
నాపై నిశాదేవికి జాలి లేదు
నిద్రరాదు
నా మనసుపై నిన్నటి ముద్రపోదు'

ఇవి నార్ల చిరంజీవి పంక్తులని,
సంజీవదేవ్‌గారి నోట విన్న మిత్రులు చెపితే తెలిసాయి.
'దొంగదాడి కథ'లో చిరంజీవి లేఖ ఒక డాక్యుమెంట్
చారిత్రక నేపథ్యం ఇప్పటి పాఠకులకు తెలిస్తే మంచిదన్న మాట మన్నించి
వరవరరావుగారు నేపథ్యం అక్షరబద్ధం చేశారు

గతానికి, వర్తమానానికి, భ్రమకు, వాస్తవానికి, నిన్నటితరానికి
నేటితరానికి - ఓ వంతెన అవసరం ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది
వరవరరావు గారి వివరణ అందుకుపకరిస్తుందని భావిస్తా
'నార్ల చిరంజీవి' సాహిత్యాన్ని అందుబాటులో ఉంచాలనే ఆకాంక్షలో
ఇదొక భాగం
శ్రీరంగం శ్రీనివాసరావు 'శ్రీశ్రీ'గా నిలిచాడు
గుడిపాటి వెంకటచలం 'చలం'గా నిలిచాడు.
చిరంజీవిగా పుట్టిన చిరంజీవి - ఎప్పటికీ 'చిరంజీవి'గా జ్ఞాపకం ఉంటాడు.

ఏమీ తెలియని వయసులో వెండితెరమీద కష్టాలకు కన్నీరు రావడం సహజం
ఊహ పెరిగిన కొద్దీ స్పందనలు గాఢంగా ఉంటాయి
కన్నీటి పర్యంతం కాలేము
స్మృతులను నివారించలేం

*

మా వూరు కాటూరు
1949 జూలై 14న ఎలమర్రులో
జూలై 16న కాటూరులో
పళనియప్పన్ దాడులు జరిగాయి
సరిగ్గా సంవత్సరానికి నేను పుట్టాను
పొలాలకు సరిహద్దులు
ఊరికి పొలిమేరలు సహజం
నేనెక్కడున్నా నేను, మా ఊరు అవిభాజ్యాలు...
మావయ్య చిరంజీవి లేఖలో ప్రత్యక్షరమూ నాలో భాగమే...
అందులో చెరగని విశ్వజనీనతను పాఠకులతో పంచుకోవాలనే
ప్రయత్నంలో భాగమే... ఈ ప్రయత్నం
నే అక్షరాలు నేర్చినపుడు
నా ఇరుగు పొరుగు చిరంజీవి మామయ్యను గురించి చెపుతున్నపుడు తెలిసింది-

ఆయన రచనల్లో ఆత్మీయ స్పర్శ... విశ్వజనీనత...
ప్రాంతీయ ఉద్యమాల కతీతమైన ఓ మానవీయత
మనలను... మనలాంటి వాళ్ళను సేదతీర్చే శక్తి ఏదో ఉందనిపిస్తుంది
విన్నవాటికంటే చెప్పిన మాటలు వాస్తవదూరాలే కావచ్చు
కాని అనుభవించి అక్షరబద్ధం చేసిన వాస్తవాలు నమ్మకుండా ఎలా వుంటాం
భగవద్గీత గురించి... పాప పుణ్యాల గురించి
వినికిడిజ్ఞానం మించి నాకు తెలియదు
కాని శ్రీశ్రీ... చిరంజీవి... ఎప్పుడూ ఎందుకవసరమో నాకు తెలుసు
తెలుసుకాబట్టే... ఇది ప్రచురించకుండా ఉండలేకపోతున్నా
మన్నించండి...

- విశ్వేశ్వరరావు

---

కాటూరు కమ్యూనిస్టు యోధులు - పార్టీ కోసం ప్రాణాలర్పించిన
కామ్రేడ్స్ కడియాల నారాయణరావు, ఈడ్పుగంటి సుబ్బారావు
నార్ల తాతారావు, చీలి రత్నం లకు
విప్లవ జోహార్లు



## ప్రజాస్వామ్య పరిరక్షణ - కమ్యూనిస్టులు

పెట్టుబడిలో ఉన్న పారవశ్య స్వభావాన్ని దాన్ని సృష్టించిన కార్మికవర్గం వైపు నుంచి అనుభవపూర్వకంగా చూపినాడు గనుకనే కార్ల్‌మార్క్స్ దానికున్న పరాయీకరణశక్తిని కూడ తన జీవితమంతా విశ్లేషించి, ఎండగట్టి మనకు విడమరచి చెప్పాడు. చెప్పడం వరకే అయితే ఆయన ఇంతవరకు వచ్చిన తత్వవేత్తల జాబితాలో చేరేవాడు. శాస్త్రీయ విశ్లేషణ వల్ల ప్రముఖంగా కూడ చేరేవాడు. కాని తత్వవేత్తల పని ప్రపంచాన్ని నిర్వచించడమే కాదు, దానిని మార్చడం అని మొట్టమొదటిసారిగా చెప్పాడు.

ఇంగ్లండులో వచ్చిన పారిశ్రామికవిప్లవం గురించి, ఫ్రాన్సులో వచ్చిన ఫ్రెంచి విప్లవం గురించి ఆయన అవగాహన, విశ్లేషణలు ప్యారిస్ కమ్యూన్‌కు దారితీసినవి. కార్మికవర్గం కోసం ఒక కమ్యూనిస్టుపార్టీని పెట్టి, ఆ పార్టీ కోసం ఒక మానిఫెస్టో రాయడానికి కర్తవ్యాన్ని నిర్దేశించినవి. ప్రపంచ చరిత్రను, దాని భూమి పొరల నుంచి తవ్వితీసి విడమరచి చెప్పి ఆదిమసమాజం లోని ప్రైవేటు ఆస్తి లేని సమష్టి జీవితం మళ్లీ సాధించుకోవాలంటే - అంటే ఆ కమ్యూన్ జీవితాన్ని సాధించుకోవాలంటే వర్గసమాజంలో వర్గపోరాటాలు చేసి అంతిమంగా వర్గరహిత సమాజం సాధించిన నాడే సాధ్యం అని చెప్పాడు. తేడా అల్లా బాల్యం వంటి ఆదిమ సమాజంలో మన అజ్ఞానమే ఆనందమయితే పరిపూర్ణ పరిణతి చెందిన వర్గరహిత సమాజంలో జ్ఞానమే ఆనందమవుతుంది. ఇది కల కాదు. మార్క్స్ భాషలోనే చెప్పాలంటే ఉటోపియన్ సోషలిజం కాదు. ప్యారిస్ కమ్యూన్ డెబ్బై రోజులు ఆచరించి చూపిన భవిష్యత్ సమాజ బీజరూపం. అది జైళ్లు, కోర్టులు, పోలీసులు, యజమానులు, సేవకులు లేని సమాజం. యూజిన్ పొటియర్ వంటి కార్మికుడు అంతర్జాతీయ కార్మికగీతం రాయగల పరిపూర్ణ సమాజం. చలసాని ప్రసాద్ భాషలో తలుపులూ తాళాలూ లేని ఇల్లు, పరీక్షలూ ఇన్‌విజిలేషన్‌లూ లేని చదువుల సమాజం. శ్రమ విసుగుని కాకుండా శక్తిని, విరామాన్ని, ఆనందాన్ని ఇచ్చే సమాజం. అది శ్రమదోపిడీ జరగనపుడు

మాత్రమే సాధ్యం. ప్యారిస్ నగరంలో కార్మికులు బూర్జువావర్గం మీద యుద్ధం ప్రకటించినపుడు మనకింకా సరియైన కార్మికవర్గ నిర్మాణం లేదని వాదించిన మార్క్స్, ఎంగెల్స్ మీనమేషాలు లెక్కించకుండా ఆ పోరాటంలో పాల్గొన్నారు. నాయకత్వం వహించారు. చాలకాలం నిలిచేది కాదని తెలిసినా విప్లవవిజయాన్ని సాధించారు. ఒక పోరాటం ద్వారా చైతన్యాన్ని రగిలించి, ఆదర్శాలను, విలువలను ఆవిష్కరించుకోవడానికిచ్చిన ప్రాధాన్యం వల్ల ఇది సాధ్యమైంది.

కాసేపు పారిస్‌కమ్యూన్, బోల్షివిక్ విప్లవం, చైనా విప్లవం, చైనా శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం, నక్సల్బరీ పోరాటం, జగిత్యాల, సిరిసిల్లా పోరాటాలు, ఆంధ్ర, దండకారణ్య, బీహార్ పోరాటాల మౌలిక సామాజిక మార్పు కోరే విప్లవాల చర్చను అలా ఉంచి బూర్జువావర్గం తన ప్రయోజనం కోసం చేసే విప్లవాలలో కూడ ఉండే పారవశ్యం గురించి మాట్లాడుకుందాం.

ఈ క్రమంలో ముఖ్యంగా పాశ్చాత్య పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో నిజమైన ప్రజాస్వామికశక్తులు తమ జోక్యాన్ని, ప్రమేయాన్ని, ప్రభావాన్ని నెరపిన సందర్భాల ఆశావహఘట్టాల గురించి మాట్లాడుకుందాం. ఇటువంటి ప్రయోగాల్లో మొదటి ప్రపంచయుద్ధం తర్వాత స్వయంగా కమ్యూనిస్టులు చోదకపాత్ర వహించిన సందర్భాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మైలురాళ్ళుగా నిలిచిన ఘట్టాలు స్మరించుకుందాం.

ఇందులోకి ప్రవేశించడానికన్నా ముందే పారిశ్రామిక విప్లవం, పెట్టుబడిదారీ సమాజం దానికి అనుగుణమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పుకోవడానికి బ్రిటన్ రాజవంశంలోని క్రామ్‌వెల్ స్వయంగా సాయుధ పోరాటమే చేయవలసి వచ్చిందని గుర్తు చేసుకుందాం. ఉత్పత్తి శక్తులకు విముక్తి అనేది తల్లి శిశువును ప్రసవించడమంత 'హింసాత్మక' చర్య అనే ప్రాకృతిక సత్యాన్ని విస్మరించకుండా చరిత్రను అధ్యయనం చేద్దాం.

ఫ్రెంచి విప్లవం గురించి వచ్చిన సాహిత్యాన్ని బండ్లకెత్తవచ్చు. ఇంకేమీ కాకపోయినా 18వ బ్రూమియెర్, రెండు మహానగరాలయినా చదివితే 'అవి ఎంత గడ్డురోజులో, అవి ఎంత మంచి రోజులో' అవగతమవుతుంది. బూర్జువా వర్గం అధికారంలోకి రావడానికే అంత హింస అనివార్యమైతే అన్ని వర్గాలను విముక్తం చేయగల కార్మికవర్గ విప్లవం ఎంత నిర్దాక్షిణ్యంగా సాగవలసి ఉంటుందో ఊహించుకోవచ్చు.



అయితే చరిత్రలో ఇప్పటివరకయితే కార్మికవర్గం గానీ, కమ్యూనిస్టుపార్టీ గానీ తమ విముక్తి కోసం కాకుండా, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి, వలసవాదం నుంచి మూడో ప్రపంచాన్ని విముక్తి చేయడానికి, ప్రపంచం సామ్రాజ్యవాద ఫాసిజం బారిన పడి విధ్వంసం కాకుండా కాపాడడానికీ ఎక్కువ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. రెండో ప్రపంచయుద్ధానికి కొద్దిగా ముందుగా ప్రారంభమయిన ఈ త్యాగాల చరిత్ర చాల ఆసక్తిదాయకమైంది.

నాలుగుసార్లు అమెరికా అధ్యక్షుడయిన రూజ్వెల్ట్ కూడ అమెరికాను 1930లలో వచ్చిన ఆర్థికమాంద్యం (గ్రేట్ డిప్రెషన్) నుంచి కాపాడలేకపోయాడు. స్టాలిన్ నాయకత్వంలోని సోవియెట్ రష్యా తప్ప ప్రపంచమంతా ఆర్థికమాంద్యంలో సంక్షోభానికి గురయింది. రెండో ప్రపంచయుద్ధ ఆరంభకాలానికి 'సంచుల్లో డబ్బులు తీసుకపోయి జేబుల్లో వస్తువులు తెచ్చుకోవడమనే వింత స్థితి' గురించి జనం మాట్లాడుకోవడం మామూలయింది. 'బర్డ్‌లెస్ సమ్మర్' అని ప్రతీకాత్మకంగా రాసిన తన గ్రంథంలో హన్‌సుయాన్ తాను ప్రయాణం చేస్తున్న స్టీమర్ హాంకాంగ్‌లో ఆగినపుడు ఓడరేవులో ఈ స్థితిననుభవించిన ప్రయాణీకుల మానసికస్థితిని హృద్యంగా వర్ణిస్తుంది.

ఇదిగో ఈ కాలంలో స్పెయిన్‌లో నియంత ఫ్రాంకో పార్లమెంటుకు ఎన్నికలు నిర్వహించాడు - ప్రజాస్వామ్యశక్తుల ఒత్తిడికి, ఉద్యమాలకు తట్టుకోలేక. ప్రజాస్వామ్యవాదులు అత్యంత అధికసంఖ్యలో ఎన్నికలు గెలిచారు. ఫ్రాంకో ఆ స్పానియార్డులకు (పార్లమెంటుకు ఎన్నికయిన అభ్యర్థులకు) అధికారం ఇవ్వడానికి నిరాకరించాడు. ఒక ఆరు నియమాలు, అది కూడ పాలకులు పెట్టిన నియమాలు, అంపైర్ పెట్టిన నియమాలు పాటించి గెలిచిన ప్రజాస్వామ్యవాదులకు వాళ్ల న్యాయమైన అధికారం ఇవ్వకపోతే ఏం చేయాలి? అన్ని పోరాటరూపాలు ప్రయోగం జరిగి, అన్ని తలుపులు మూసుకపోతే ఏం చేయాలి?

స్పానియార్డులు అదే చేశారు. అదే స్పెయిన్ అంతర్యుద్ధం అంటే ఒక పార్లమెంటరీ ప్రజాస్వామ్య విజయాన్ని సాధించుకోవడం కోసం ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్యవాదులు 'ఇంటర్నేషనల్ బ్రిగేడ్'గా ఏర్పడి వచ్చి స్పెయిన్‌లో ఫ్రాంకోను ఎదిరించి పోరాడారు. ఎందరెందరో నేల కొరిగారు. సుప్రసిద్ధ సాహిత్య విమర్శకుడు, 'ఇల్యూజన్ అండ్ రియాలిటీ', 'ఏ స్టేస్ ఇన్ డైయింగ్ కల్చర్' రాసిన క్రిస్టోఫర్ కాడ్వెల్, 'నావెల్ అండ్ పీపుల్' రాసిన రాల్ఫ్‌ఫాక్స్,

మార్క్సిస్టు ఫిలాసఫీ వివరించిన డేవిడ్ గెస్ట్, స్పెయిన్ దేశస్తుడు కవి, నాటకకర్త లోర్కా - ఇంకా ఎందరో తమ ముప్పైలలో ఈ అంతర్యుద్ధంలో అమరులయ్యారు. తర్వాతకాలంలో మారిపోయినా స్టీఫెన్ స్పెండర్ వంటి కవి కూడ ఇందులో పాల్గొన్నాడు.

స్పెయిన్ అంతర్యుద్ధంలో ప్రజాస్వామ్యవాదుల 'అంతర్జాతీయ బ్రిగేడ్' ఓడిపోయినా, స్పానియార్డులకు అధికారం దక్కకపోయినా కనీసం అది రెండో ప్రపంచయుద్ధాన్ని నాలుగేళ్లు వాయిదా వేయగలిగింది. ఆదర్శాలు, విలువల రీత్యా, ముఖ్యంగా రచయితలు, కళాకారులు, బుద్ధిజీవులు ప్రజాస్వామ్యం ప్రమాదానికి గురైనపుడు నిర్వహించవలసిన పాత్ర దృష్ట్యా ఎల్లకాలానికి, ఎంత పునరుక్తిగానయినా చెప్పుకోదగిన ఉజ్వలమైన ఉదాహరణగా నిలిచిపోయింది. మళ్లీ ఆ తర్వాత అటువంటి సంఘీభావాన్ని, నక్సల్బరీ ఆదివాసీ రైతాంగ పోరాటం తర్వాత బెంగాల్, శ్రీకాకుళం, పంజాబ్, తెలంగాణ, కేరళలో 69-72 మధ్యకాలంలో చూడగలిగాం.

ఈ ఉపోద్ఘాతమంతా ఆంధ్రా ఉపఎన్నికలు (1955) ముసుగుదాడిలో శ్రీశ్రీ, నార్ల చిరంజీవిల వీరోచిత పోరాటం గురించి గనుక ఇక్కడే ఒక విషయాన్ని స్మరించుకుందాం.

శ్రీశ్రీ 'జయభేరి' 1933లో స్పెయిన్ అంతర్యుద్ధానికి తెరతీసిన కవితగా, 37లో రాసిన 'వ్యత్యాసాలు' హంసగీతంగా ఒక్కసారి మళ్లీ చదువుకొని కొత్త అర్థాలు వెతుక్కుందాం.

ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాల్లో ప్రజాస్వామ్య ప్రయోగాలను విచ్ఛిన్నం చేయడానికి అమెరికా సామ్రాజ్యవాదం చేసిన కుట్రలు, సిఐఎ నిర్వహించిన పాత్రది చాల పెద్ద చరిత్ర. లుముంబా హత్య వంటివి చరిత్రలో అమెరికా హంతక స్వభావానికి తిరుగులేని దాఖలాలు.

అవి అలా ఉంచి ఇండియాలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయోగాల సాఫల్య వైఫల్యాలు చర్చించడానికన్నా ముందు పాశ్చాత్య ప్రపంచంలో చివరిదైన (బహుశా నికరుగ్వా విప్లవాన్ని అమెరికా నీరుగార్చడానికన్నా ముందు) చిలీ ప్రయోగం గురించి మనం తప్పకుండా మాట్లాడుకోవాలి. 1973 నాటికి చిలీలో కమ్యూనిస్టుల చొరవతో ప్రజాస్వామ్యశక్తులు అపూర్వమైన రాజకీయ ప్రమేయాన్ని అలవరుచుకున్నాయి. 1973 ఎన్నికల్లో ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమయి సాల్వడార్ అలెండీని అధ్యక్షపదవికి నిలబెట్టి ఎన్నుకున్నాయి. ప్రపంచ ప్రజల అభిమానకవి పాబ్లోనెరుడా అలెండీకి అండగా నిలబడినాడు. అలెండీ నాయకత్వంలో బహుళజాతి కంపెనీల ఆక్రమణలో ఉన్న పరిశ్రమలను జాతీయంచేసే ప్రయత్నం మొదలైంది. 'వివాలా శాంటియాగో!' కవితలో శివసాగర్ కొంచెం నిష్ఠురంగా చిలీకి శ్రీకాకుళం సందేశం వినిపించే ప్రయత్నం చేసినా వీరోచితంగా పోరాడి ఓడిపోయిన ప్రజాస్వామ్య ప్రయోగంగా నేను అలెండీ ప్రభుత్వాన్ని తప్పకుండా గౌరవిస్తాను. చాలమంది నేటి ప్రజాస్వామ్యవాదులకు, ముఖ్యంగా అమెరికాలో ఉన్న తెలుగు ప్రజాస్వామ్యవాదులకు నేను జ్ఞాపకం చేయదలుచుకున్నది 2001 సెప్టెంబర్ 11 కన్నా చాలముందు 1973 సెప్టెంబర్ 11న ఈ అమెరికాలోని ఒక బహుళజాతి రాగికంపెనీ చిలీలో అలెండీ ప్రభుత్వాన్ని కూల్చివేయడమే కాదు, అధ్యక్షభవనంపై బాంబులు కురిపించి అలెండీతో పాటు వేలాదిమందిని చంపివేసింది. విక్టర్‌యారో వంటి సుప్రసిద్ధ ప్రజాకవిని పాడకుండా గొంతు నులిమి, రాయకుండా వేళ్లు నరికి, ముక్కలు ముక్కలు చేసి వేలాదిమంది చూస్తుండగా చంపేసింది. వారంరోజుల్లో అప్పటికే క్యాన్సర్‌తో బాధపడుతున్న పాబ్లో నెరుడా కూడ మరణించాడు. చెరబండరాజు చారుమజుందార్ గురించి రాసినట్లుగా నెరుడా కూడ చనిపోవడం కాదు, ఈ అర్థంలో, ఇటువంటి వాతావరణంలో చంపబడడమే అవుతుంది.

ప్రపంచ వాణిజ్య భవనంపై దాడికన్న ముందు ఒక్కసారి ఈ ప్రజాస్వామ్య హననాన్ని తమ ఆత్మశోధన కోసం గుర్తు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయోగమే ఒక పాశ్చాత్య ప్రయోగం. ఇండియాలో ఐనా ఇంగ్లండు, ఫ్రాన్సు మినహా ఏ దేశంలోనైనా అది అంటుపెట్టిన మొక్క మాత్రమేగానీ ముఖ్యంగా మూడోప్రపంచ వ్యవసాయదేశాల నేలలో దానికి మూలాలు లేవు.

పారిశ్రామిక విప్లవమనే ఒక సామాజిక ఆర్థిక మార్పుకు అనుగుణంగా వచ్చిన ఒక రాజకీయ నిర్మాణం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం. భూస్వామ్య వ్యవస్థను పూర్తిగా రద్దుచేసి ఇంగ్లండులో పారిశ్రామికవిప్లవం ద్వారా, ఫ్రాన్సులో ఫ్రెంచి విప్లవం ద్వారా - న్యాయబద్ధ పాలన (రూల్ ఆఫ్ లా)గా ఇంగ్లండ్‌లో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికగా ఫ్రాన్సులో బూర్జువావర్గ ప్రయోజనాలను పరిపూర్ణంగా నెరవేరుస్తూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వచ్చింది.

పారిశ్రామిక విప్లవం - పెట్టుబడిదారీ వ్యవస్థ - పార్లమెంటరీ ప్రజాస్వామ్యం - ఇవి పరస్పర కార్యకారణాలు. ఈ పరిణామాలు లేకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పునాది లేదు. ఒక రాజకీయార్థిక వ్యవస్థ అవసరార్థం వచ్చేదే ఒక రాజకీయ నిర్మాణం.

అంతేకాకుండా పాశ్చాత్య దేశాల్లో గ్రీకు, రోమన్ సామ్రాజ్యాల కాలంలో యజమాని - బానిస వ్యవస్థల ప్రయోజనాలకు అనుగుణంగా యజమానుల కోసం ప్రత్యక్ష ప్రజాస్వామ్యం లేదా పౌర ప్రజాస్వామ్యం లేదా నగర ప్రజాస్వామ్యం ఉండేవి. అక్కడ యజమానులంతా 'ప్రజాస్వామ్య' వాదులైన పౌరులు. సెనెటర్లు. బానిసలు పౌరులు కాదు గనుక వాళ్లు ఓటర్లు కాదు. వాళ్లకు ప్రజాస్వామ్యం అక్కర్లేదు.

మార్క్స్ ఆసియా ఉత్పత్తి విధానంగా, వెనుకబడిన వ్యవసాయ ఆర్థిక విధానంగా వర్ణించిన ఇండియాలో చాల ప్రాథమికదశలో గ్రామీణ స్వయం ఆధారిత ఆర్థిక విధానాలు ఉన్నట్లే, గ్రామీణ స్వయం పరిపాలనా విధానాలు ఉండేవి. కులం, కులపెద్దలు, తెగలు, తెగపెద్దలు వంటి కట్టుబాట్లు మినహాయిస్తే ఊరికి సమష్టిగా ఒక పంచాయితీ విధానం, కచేరీ పంచాయితీ కన్నా ముందు, చెట్లకిందనో, పనిగట్లలోనో పంచాయితీ విధానం ఉండేవి. వ్యవసాయజీవి భూమికేంద్రంగా సహస్రవృత్తులు పరస్పరాధారాధేయం గనుక అందుకనుగుణమయిన ప్రజాస్వామ్యం వాళ్ల జీవితాచరణలో ఉండేది.

అందుకు భిన్నంగా బ్రిటిషిండియా ప్రవేశపెట్టిన పార్లమెంటరీ వ్యవస్థ, ఇవ్వాళ మనం అనుకరిస్తున్న పార్లమెంటరీ వ్యవస్థలో కమ్యూనిస్టులు మూడుసార్లు కమ్యూనిస్టులుగా తలదూర్చారు. కమ్యూనిస్టులుగా తలదూర్చడం అనేమాట ఎందుకంటున్నానంటే కార్మికవర్గ పార్టీ అయిన కమ్యూనిస్టుపార్టీ కార్మికవర్గాన్ని రాజ్యాధికారానికి తేవడానికి వర్గపోరాటం చేపట్టాలి కానీ అది పార్లమెంటరీ రాజకీయాల ద్వారా సాధించేది కాదు.

డ్యూమా (పార్లమెంటు) ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ రష్యాలో లెనిన్ నాయకత్వంలో పాల్గొనవచ్చు కానీ కమ్యూనిస్టుపార్టీ లక్ష్యమైనా, లెనిన్ నిర్దేశకత్వమైనా బోల్షివిక్ పార్టీ నాయకత్వంలో కార్మికవర్గ విప్లవాన్ని విజయవంతం చేయడం కానీ పార్లమెంటు ద్వారా అధికారం కాదు. అది 1917 అక్టోబర్ విప్లవంలో ప్రపంచానికి స్పష్టమైంది. 1953 దాకా కమ్యూనిస్టుపార్టీ పంథా అదే ప్రపంచమంతటా.



మనదేశంలో బ్రిటిష్ పరిపాలన వల్ల, ఇంగ్లీషు చదువుల వల్ల మనం అనుకునే మంచినీ వాళ్ల నుంచే నేర్చుకున్నాం. మన కొచ్చిన చెడూ వాళ్లనుంచే వచ్చింది. చైనా విప్లవానికి ఫ్రెంచి విప్లవం ప్రేరణ ఇస్తే, బోల్షివిక్ విప్లవం ప్రేరణ ఇస్తే మన కమ్యూనిస్టుపార్టీని 'రష్యాలో వానపడితే ఇక్కడ గొడుగు పట్టాయ'ని గిట్టనివాళ్లు నిందించవచ్చు కానీ మనం అనుకరించింది బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీని. రజనీ పామీదత్ మన సిద్ధాంతకర్త. శ్రీపాద అమృతడాంగే, ఇఎంఎస్ నంబూద్రిపాద్‌లు ఆ సిద్ధాంత అన్వయకర్తలు. ఈ రక్తగతమైన బలహీనతల వల్ల మనకొక పున్నప్రావాయిలార్, ఒక తెబాగా, ఒక మాప్లా తిరుగుబాటు ప్రారంభం కావచ్చు అవి రాజ్యాధికారం దిశగా సాగకుండానే విఫలమవుతాయి. మన దేశం కోసం పుట్టిన గదర్‌పార్టీ విప్లవమైనా, అనుశీలన్, యుగాంతర్‌లయినా, 'కాబోయే లెనిన్' భగత్‌సింగ్ స్వప్నాలయినా కార్మిక, కర్షక రాజ్యం కోసం మన కమ్యూనిస్టుపార్టీ దేశీయంగా నేర్చుకోవాల్సిన పాఠాలు కాలేదు. ఇంక అల్లూరి సీతారామరాజు, బిర్సాముండా, వీరనారాయణసింగ్, గున్నమ్మ, మాతంగినీ హజ్రా, కొమురం భీంల స్థానిక, ఆదివాసీ పోరాటాలను తనదిగా భావించే సృజనాత్మకత ఊహించలేం.

తెలంగాణ బానిసల (వెట్టివాళ్ల) తిరుగుబాటు ఒక్కటే మనను చైనా, వియత్నామ్ జాతీయ, సామ్రాజ్యవాద వ్యతిరేక విముక్తి పోరాటాలనన్నింటినీ ఆవాహన చేసుకొనే దశగా సాయుధపోరాటంగా ఐదేళ్లు సాగింది. మూడువేల గ్రామాల్లో పదిలక్షల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని బీజప్రాయంలో ఎర్రరాజ్యాన్ని చవిచూసింది. ఇదంతా రైతాంగ కృషియే కానీ, స్వానుభవం నుంచి వచ్చిందే కానీ, నాయకత్వం వహించిన కమ్యూనిస్టుపార్టీ 'చైనా మార్గమే మన మార్గం' అని గ్రహించేనాటికి పోరాట విరమణ నాయకుల తలలు తొలవడం మొదలైంది.

అదిగో అక్కడ మనకోసం పార్లమెంటు ద్వారాలు తెరచుకున్నాయి. **1948** సెప్టెంబర్ **13** నుంచి **17** వరకు ఇండియన్ యూనియన్ మిలిటరీ చర్య జరిగి మూడేళ్లపాటు నాలుగువేల మంది కమ్యూనిస్టులను చంపడమే పనిగా పెట్టుకొని, రజాకార్ల పేరుతో లక్షలాదిమంది ముస్లింలను చంపి, దించిన నవాబును రాజప్రముఖ్‌ను చేసి, ప్రభుత్వ సలహాదారు వెల్లోడీని ముఖ్యమంత్రిగా ప్రకటించి, జనరల్ జెఎన్ చౌదరీ పాలన హైదరాబాదులో, నంజప్ప, పళనియప్పల పాలన గ్రామీణ తెలుగునేలపై అమలుచేసిన ప్రజాస్వామ్యం నెహ్రూ, పటేల్‌ది.

నార్ల చిరంజీవి చరిత్రాత్మకలేఖలో గానీ, హరీంద్రనాథ్ చటోపాధ్యాయ అజరామరగీతంలో గానీ (ఆరుద్ర అనువాదంలో పూర్తిపాఠం చదవండి - సుందరయ్యగారి తెలంగాణ పోరాటం - గుణపాఠాలు - అనుబంధంగా) కాటూరు - ఎలమర్రుల్లో గాంధీ విగ్రహం సాక్షిగా అమలైన మిలటరీ ప్రజాస్వామ్యాన్ని కళ్లు తెరచి చూడండి.

1948 నుంచి 51 వరకు ఇటు హైదరాబాదు రాష్ట్రంలో, అటు మద్రాసు ప్రావిన్సులో (ముఖ్యంగా ఆంధ్రప్రాంతంలో) అమలయిన నెహ్రూ ఇండియన్ యూనియన్ గణతంత్ర ప్రజాస్వామ్యం, 51లోనే ఎకె గోపాలన్‌ను పిడి చట్టం కింద అరెస్టు చేసిన రౌలట్ చట్టం కొనసాగింపు స్వభావం మనదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎట్లా ఉండబోతున్నాయో ప్రజలకు చవిచూపాయి.

ఇంత అనుభవంతో కూడ కమ్యూనిస్టు పార్టీ మీద నిషేధం కూడ తొలగనిదశలో 1952 ఎన్నికల్లో హైదరాబాదు రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ పిడిఎఫ్ (పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్) పేరుతో డాక్టర్ జయసూర్య నాయకత్వంలో ఎన్నికల్లో నిలబడి తెలంగాణలో 90కి 48 స్థానాలు సంపాదించుకున్నది. హైదరాబాదు రాష్ట్రం మొత్తంగా, అంటే మరత్వాడ, కర్నాటకలో మెజారిటీ రాలేదు గనుక కమ్యూనిస్టుపార్టీకి అధికారం వస్తే ఏమయ్యేదో, ముఖ్యంగా సాయుధ పోరాట ఐదేళ్ల అనుభవ నేపథ్యంలో ఏమయ్యేదో ఇపుడు ఊహలు చేయవలసిందే.

అప్పటికి పార్లమెంటరీ చరిత్రలో విప్లవాత్మకమైన భూసంస్కరణలు (జమీందారీ జాగీర్దారీ వ్యవస్థ రద్దు - కౌల్దారీ చట్టం - దున్నేవారికే భూమి పోరాట ప్రభావం వల్ల) మాత్రం రావడానికి కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన ఉజ్వలమైన సాయుధ పోరాటమే కారణమయింది. ప్రేరణ అయింది. ఒత్తిడి అయింది.

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలనొక వర్గపోరాటంగా నిర్వహించి ఆంధ్ర ఉపఎన్నికల(1955)ను శాసనసభను ఒక ప్రజాస్వామిక సంస్కరణ ఆకాంక్షకు ప్రయోగంగా ఉపయోగించుకున్నది  నంబూద్రిపాద్ ప్రభుత్వం (1959) అని నేను భావిస్తాను. పాలకవర్గాలు ఒక వర్గ ద్వేషంతోనే 55లో ఓడించడమైనా, 59లో పడగొట్టడమయినా మన ఆట మన నేలమీద ఆడవలసిందే తప్ప ఎదుటివారి నియమాలతో, అనుకూలతలతో కాదనడానికి ఆఖరు ఉదాహరణలు. మళ్ళీ 1955-59లకు మధ్యన కూడ ప్రపంచవ్యాప్తంగానే



అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో కొన్ని మౌలికమార్పులు వచ్చాయి. ఆ వివరాలు సందర్భాన్ని బట్టి చర్చిద్దాం గానీ, మనకు ప్రస్తుతమైన ఆంధ్రా ఉప ఎన్నికలు -

జాతీయోద్యమంతో పాటే ఆంధ్రోద్యమం సాగింది. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణంతో గానీ మద్రాసు ప్రావిన్సు నుంచి విడివడి కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడలేదు. ఏర్పడిన ఆంధ్రరాష్ట్రం గురించి, ప్రకాశం మంత్రివర్గం గురించి ఒక కవితా క్రానికల్ వలె 'కవిత్వంలో కార్టూనులు' మాత్రం పనికి రావా అంటూ ప్రాసక్రీడలు రాశాడు శ్రీశ్రీ. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన దగ్గర్నించీ (1955) ఆంధ్రా ఉపఎన్నికల వరకు శ్రీశ్రీ ఒక సన్నిహిత వ్యాఖ్యాతగా ఆంధ్రా రాజకీయాల గతితార్కిక భవిష్యత్తును 'జోశ్యం' చెప్పాడు.

ఆంధ్రా ఉపఎన్నికల్లో పత్రికలు వేదికలుగా పెట్టుబడి చేసిన 'దొంగదాడి కథ' తెలుసుకోవడానికన్నా ముందు మనదేశంలో పత్రికల కథ తెలుసుకుందాం. పత్రికను ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం అంటారు. ఈ ప్రజాస్వామ్యం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనే ఎరుక మనకుంటే ఇవ్వాళ ఈ వ్యవస్థలో శాసనసభ, కార్యనిర్వాహక పరిపాలన, న్యాయవ్యవస్థ ఏ పాత్రలు నిర్వహిస్తున్నాయో, పాలకవర్గాలకు ఏ సేవలు చేస్తున్నాయో పత్రికలూ అదే పని చేస్తున్నాయి. ఇవేం వీరేశలింగం పంతులు పత్రికలో, సురవరం ప్రతాపరెడ్డి పత్రికలో, కాంగ్రెస్‌నో తెలుగుదేశంనో బలపరచకముందరి కమ్యూనిస్టుపార్టీ పత్రికలో కావు కదా. వీటికి కనీసం జాతీయోద్యమ, ఆంధ్రోద్యమ, నైజాం వ్యతిరేకోద్యమ, విశాలాంధ్ర పోరాటస్ఫూర్తి కూడ మిగలలేదు. పత్రిక అంటే 'ఓనమాలు' నవలలో బావిదగ్గర కమ్యూనిస్టు కార్యకర్త గ్రామీణ నిరక్షరాస్యులకు చదివి వినిపించే 'ప్రజాశక్తి' పత్రికయో, చైనా విప్లవకాలమంతా శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవకాలంలోనూ నిర్వహించబడిన గోడపత్రికలో, తెలంగాణలో గోల్కొండ పత్రికో కావు గదా.

బ్రిటిష్ వాడు వెళ్లిపోయిన తర్వాత వాని పెట్టుబడులు మిగిలిన స్టేట్స్‌మన్ వంటి పత్రికలు పోగా వచ్చిన పత్రికలన్నీ జనపనార మిల్లు పరిశ్రమలు కలవారివి. లేదా జైనులవి, పార్సీలవి. జైన్స్ - ఇంకెంతమాత్రమూ జైనమహర్షి అహింసావ్రతానికి చీమలకు పంచదార వేసి, ముక్కుకు ముసుగు తొడుక్కోవడానికి మినహా కట్టుబడిలేదని మార్వాడీ వడ్డీల గురించి తెలిసిన అందరికీ తెలుసు. జనపనార మిల్లుల ప్రచారం కోసం వచ్చిన పత్రికలకు జూట్ ప్రెస్ అని పేరు. కనుక అది

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=829**

* * *

**Read other books of Sahiti Mitrulu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=56**